# కొణిజేటి రోశయ్య సతీమణి కన్నుమూత



**అక్షరటుడే, హైదరాబాద్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి కొణిజేటి శివలక్ష్మి (86) కన్నుమూశారు. ఆమె మరణం తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. శివలక్ష్మి సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని అమీర్‌పేటలోని వారి నివాసంలో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. శివలక్ష్మి మరణ వార్త తెలిసిన వెంటనే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH, TRUST, TREND
WWW.AKSHARATODAY.IN


# పతంగి ఎగురవేసిన ప్రధాని మోదీ



**అక్షరటుడే, నేషనల్‌డెస్క్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను సోమవారం ప్రారంభించారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్‌తో కలిసి గాలిపటం ఎగుర వేశారు. ఫ్రెడరిక్ మెర్జ్ తన రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా సోమవారం గుజరాత్ చేరుకున్నారు. అనంతరం మోదీని కలిశారు. ఇద్దరు నాయకులు సబర్మతి నదీ తీరంలో జరిగిన అంతర్జాతీయ గాలిపటాల ఉత్సవంలో పాల్గొన్నారు. హనుమంతుడిని చిత్రీకరించిన గాలిపటాన్ని వారు ఎగురవేశారు.

12-1-2026 (Monday) MAIN EDITION

## అమెరికా నిర్బంధంలో భారత్ అధికారి




**అక్షరటుడే, నేషనల్ డెస్క్:** రష్యా జెండాతో వెళ్తున్న వెనుజులా 'మ్యారినెరా' నౌకతో పాటు మరో నౌకను అమెరికా సీజ్ చేసిన విషయం తెలిసిందే. మ్యారినెరా పేరుతో ఉన్న నౌక సిబ్బందిలో ముగ్గురు భారతీయులు ఉన్నట్లు రష్యా మీడియా వెల్లడించింది. అయితే హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన మర్చంట్ నేవీ ఆఫీసర్ రక్షిత్ చౌహాన్‌కు వచ్చే నెల వివాహం జరగాల్సి ఉంది.

## ఆ హైవేకు 4 గిన్నిస్ రికార్డులు



**అక్షరటుడే, ఏపీ:** బెంగళూరు - విజయవాడ వయా కడప జాతీయ రహదారి నిర్మాణంలో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ గుత్తేదారు సంస్థ నాలుగు గిన్నిస్ రికార్డులు సృష్టించింది. సోమవారం వర్చువల్‌గా సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గిన్నిస్ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ రికార్డు నెలకొల్పడాన్ని నితిన్ గడ్కరీ, చంద్రబాబు వేర్వేరుగా ప్రశంసించారు.

## భారీ అగ్ని ప్రమాదం.. ఒకరు మృతి




**అక్షరటుడే, నేషనల్ డెస్క్:** హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని సోలన్ జిల్లాలో అర్కి ప్రాంతంలో ఓ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా తొమ్మిది మంది గల్లంతయ్యారు. ఈ మంటల ధాటికి దాదాపు 10 నుంచి 15 దుకాణాలు, చెక్కతో నిర్మించిన భవనాలు కాలి బూడిదయ్యాయి.



## ట్రంప్ తీరుపై ఖమేనీ ఆగ్రహం

**అక్షరటుడే, నేషనల్ డెస్క్:** అగ్రరాజ్యం అమెరికాకు ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. తమపై దాడి చేస్తే ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటామని ప్రకటించింది. ఇరాన్‌లో ఆందోళనలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేలాది మంది నిరసన చేపడుతున్నారు. ఈ ఘటనల్లో అనేక మంది చనిపోయారు. దీంతో ఇరాన్‌పై దాడి చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఆందోళనకారులకు ఏదైనా జరిగితే రంగంలోకి దిగుతామని పేర్కొన్నారు. అయితే ట్రంప్ తీరుపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ పేరు ప్రస్తావించకుండా ఓ కార్టూన్‌ను పోస్ట్ చేశారు. అహంకారం, గర్వం తలకెక్కి ఈ ప్రపంచాన్నే శాసించాలని అనుకుంటున్నాడంటూ పోస్ట్ చేశారు. అమెరికా తమపై దాడి చేస్తే ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ ప్రకటించింది.



## పోలవరం–నల్లమలసాగర్ రిట్ పిటిషన్ వెనక్కి

**అక్షరటుడే, ఢిల్లీ:** పోలవరంనల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. విచారణ అనంతరం తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆర్టికల్ 131, సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని సీజేఐ సూచించారని తెలిపారు. ఆయన సూచన మేరకు పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు.




స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో సంస్కరణలు అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను అవినీతి రహితంగా మారుస్తామన్నారు. కూకట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయాల నిర్మాణం అందుకు నిదర్శనమని చెప్పారు.

—అక్షరటుడే, హైదరాబాద్ ప్రతినిధి

# రిజిస్ట్రేషన్ల శాఖలో సంస్కరణలు

■ అవినీతి రహితంగా మారుస్తాం ■ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ■ కూకట్‌పల్లి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్‌కు శంకుస్థాపన

ప్రభుత్వంపై భారం లేకుండా ప్రైవేట్ బిల్డర్స్ సహకారంతో సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఐదేళ్ల పాటు వాటి నిర్వహణను సైతం బిల్డర్లే చూసుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ శాఖను అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టారు. కూకట్‌పల్లి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎస్.ఎస్.ఆర్ బిల్డర్స్ నిర్మిస్తుందని మంత్రి తెలిపారు. ఈ భవనాల్లో మహిళలు, పిల్లల తల్లుల, పేదలకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.

### ఆధునిక సౌకర్యాలతో..

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాలలో సమీకృత భవనాలు నిర్మిస్తామన్నారు. తొలి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

### ఆక్రమణలపై ఉక్కుపాదం

పేదలకు గతంలో ఇచ్చిన భూములతో పాటు, రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఆక్రమణలకు పాల్పడుతున్న వారికి ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను ప్రభుత్వం తిరిగి తీసుకోవాల్సి వస్తే.. వారికి పరిహారం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎస్ఎల్‌వీ సీ–62 ప్రయోగం విఫలం



**అక్షరటుడే, ఏపీ:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్‌వీ సీ-62 ప్రయోగం విఫలమైంది. సోమవారం ఉదయం 10:17 నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ నాలుగో దశలో ఫెయిల్ అయింది. ఇస్రో 2026 చేపట్టిన తొలి ప్రయోగం విఫలమైంది. ఈవోఎస్-ఎన్1 ఉపగ్రహంతో పాటు మరో 15 ఉపగ్రహాలను నింగిలోకి పంపడానికి పీఎస్ఎల్‌వీ రాకెట్‌ను ప్రయోగించింది. ఈవోఎస్ఎన్1 అన్వేష అనే హైపర్‌స్పెక్ట్రల్ ఉపగ్రహాన్ని డీఆర్‌డీవో దేశ రక్షణ కోసం తయారు చేసింది. సతీశ్ దావన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ సీ-62 ప్రయోగం చేపట్టారు. అయితే మూడో దశలో ఘన ఇంధన దహన ప్రక్రియను పూర్తి చేసుకుని రాకెట్ వేరు చేయబడింది. మూడో దశ విజయవంతం కాగా.. నాలుగో దశలో ప్రయోగం విఫలమైంది. ఉపగ్రహాలను నిర్ణిత కక్షలో ప్రవేశ పెట్టడంతో ఫెయిల్ అయింది. ప్రయోగం ఫెయిల్ అయినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. నాలుగో దశ ప్రారంభంలోనే శాటిలైట్‌తో సంబంధాలు తెగిపోయానని చెప్పారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అడ్డు చెప్పలేదు: చంద్రబాబు



**అక్షరటుడే, ఏపీ:** రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తే తాము అడ్డు చెప్పలేదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదే సహకారంతో రెండు రాష్ట్రాలు ముందుకు సాగాలని పేర్కొన్నారు. మంత్రులు, అధికారులతో చంద్రబాబు సోమవారం కీలక సమావేశం నిర్వహించారు. పాస్ పుస్తకాల పంపిణీ, రిజిస్ట్రేషన్ సేవలు, పీపీపీ విధానంపై రివ్యూ చేశారు. 2026-27 బడ్జెట్ పైనా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏటా గోదావరి నుంచి మూడు వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. జూన్ నుంచి గ్రావిటీ ద్వారా కృష్ణా నదికి గోదావరి నీళ్లు తెస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ 67 శాతం పూర్తయిందని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే.. మనమే ఇతర రాష్ట్రాలకు నీళ్లిచ్చే పరిస్థితి ఉంటుందన్నారు.

## రాష్ట్రంలో తగ్గనున్న చలి



**అక్షరటుడే, హైదరాబాద్:** తెలంగాణను చలి వణికిస్తోంది. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆకాశం మేఘావృతమై ఉండడంతో పాటు చలిగాలులు వీస్తున్నాయి. ఈ ఏడాది చలి తీవ్రత అధికంగా ఉంది. శీతాకాలం ప్రారంభం నుంచే చలి పంజా విసిరింది. అయితే నిన్నటి వరకు కొనసాగిన కోల్డ్ వేవ్ ముగిసినట్లు అధికారులు తెలిపారు. దీంతో నేటి నుంచి చలి తీవ్రత కొంచెం తగ్గుతుందన్నారు. సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో తొలి వర్షం ఈ నెల 14న పడనుందని తెలిపారు. బలహీనపడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వర్షం పడుతుందని, మిగతా చోట్ల వాతావరణం పొడిగా ఉంటుందన్నారు.

## జీహెచ్ఎంసీ మెగా ఈవేస్ట్ శానిటేషన్ డ్రైవ్




**అక్షరటుడే, హైదరాబాద్:** జీహెచ్ఎంసీ పరిధిలో అధికారులు మెగా శానిటేషన్ డ్రైవ్ చేపడుతున్నారు. ఇందులో భాగంగా సోమ, మంగళవారాలలో ఈ వేస్ట్ సేకరిస్తున్నారు. జీహెచ్ఎంసీ డిసెంబర్ 29న అతిపెద్ద శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించింది. జనవరి 31 వరకు నగరంలోని మొత్తం 300 వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టనున్నారు. డ్రైవ్‌లో భాగంగా వాహనాలు ఇంటింటికి తిరుగుతూ ఈ వ్యర్థాలను సేకరిస్తాయి. పలు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు సైతం ఏర్పాటు చేశారు. ప్రజలు పాడైన రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, టెలివిజన్లు, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను సిబ్బందికి అందించవచ్చు. వాటిని ప్రాసెసింగ్ చేసి, కాలుష్యాన్ని తగ్గించడం లక్ష్యంగా కార్యక్రమం చేపట్టారు.

## ప్రభాస్‌ని అన్న అని పిలిచే ఏకైక హీరోయిన్..



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పేరు చెప్పగానే అభిమానులలో ఉత్సాహం ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్క ర్లేదు. సినిమా పరిశ్రమలోని పలువురు సెలబ్రిటీలు, ముఖ్యంగా హీరోయిన్లు కూడా ఆయనను ఎంతో అభి మానిస్తుంటారు. చాలా మంది నటీమణులు ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఆశపడుతుం టారు. అయితే ఈ జాబితాలో ఒక హీరోయిన్ మాత్రం అందరికీ భిన్నంగా ప్రభాస్‌ను 'అన్న' అని పిలిచి అప్పట్లో చర్చనీయాంశమైంది. ఆ హీరోయిన్ మరెవరో కాదు జాతిరత్నాలు సినిమాతో వెండితెరకు పరిచయమైన ఫరియా అబ్దుల్లా. గతంలో ఆమె ఓ బుల్లితెర కార్యక్రమానికి హాజరై నప్పుడు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ కార్యక్రమంలో యాంకర్లు శ్రీముఖి, ఆటో రాంప్రసాద్ "మీకు ఇష్టమైన హీరో ఎవరు?" అని ప్రశ్నించగా, ఫరియా ఏమాత్రం సంకోచం లేకుండా "ప్రభాస్ అన్న" అని సమాధానం చెప్పింది.

—అక్షరటుడే, సినిమాడెస్క్

## చైనా మాంజాపై ఉక్కుపాదం.. 57 మంది అరెస్ట్




**అక్షరటుడే, హైదరాబాద్:** చైనా మాంజాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా చైనీస్ మాంజాపై స్పెషల్ డ్రైవ్ ముమ్మరంగా కొనసాగుతోందని సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు రూ.43 లక్షల విలువైన 2,150 బాబిన్లను సీజ్ చేశామన్నారు. పర్యావరణానికి, పక్షులకు, మనుషుల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ నిషేధిత మాంజాను విక్రయిస్తున్న వ్యవహారంలో 29 కేసులు నమోదు చేసి.. 57 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గత నెల రోజుల్లో నమోదైన 132 కేసుల్లో.. రూ. 1.68 కోట్ల విలువైన 8,376 బాబిన్లను స్వాధీనం చేసుకొని, మొత్తంగా 200 మందిని అరెస్ట్ చేశారు. నిషేధిత మాంజాను విక్రయించినా, కొనుగోలు చేసినా జైలు శిక్ష తప్పదని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.